# Press Coverage of NAARM
# Agricultural Education Day celebrations
# held on Dec. 3, 2021






## వ్యవసాయం, వ్యవస్థాపకతోనే సమగ్రాభివృద్ధి

▸▸ వ్యవసాయ విద్యా దినోత్సవ వేడుకలో

నార్మ్ డైరెక్టర్ డా.శ్రీనివాసరావు

**మన తెలంగాణ / రాజేంద్రనగర్ :** వ్యవసాయం , వ్యవస్థాపకత రంగం సమగ్రాభివృద్ధికి గల ప్రాధాన్యతను విద్యార్థులు తెలుసుకోవాలని నార్మ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు నొక్కి చెప్పారు. ఉద్యోగాన్వేషనకు బదులు ఇతరులకు ఉపాధి కల్పించే విధంగా కృషి చేయమే వ్యవస్థాపకత అని ఆయన చెప్పారు. శుక్రవారం రాజేంద్రనగర్‌లో ఐసిఏఆర్– నార్మ్ ఆధ్వర్యంలో భారత తొలి రాష్ట్రపతి మరియు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి డాక్టర్ రాజేంద్రప్రసాద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వ్యవసాయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి నార్మ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయం , వ్యవస్థాపకత రంగంలో స మగ్ర అభివృద్ధి సాధించాలని చెప్పారు. విద్యార్థులు చదువులు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషన చేసే బ దులు ఇతరులకు ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. వ్యవస్థాపకత ద్వారా చురుకుగా సహకరించాలని ఆయన విద్యార్థులకు హితవు చెప్పారు. వ్యవసాయ విద్య యొక్క ప్రాముఖ్య త , ఉన్నత వ్యవసాయ పరిశోధనతో పాటు విద్యలో నార్మ్ పాత్ర గురించి డాక్టర్ శ్రీనివాసరావు వివరించారు. భవిష్యత్తులో రైతు సమాజానికి సేవ చేయాలని విద్యార్థులను నిర్దేశించారు. వ్యవసాయ విద్య వినోత్స వ వేడుకకు బెంగుళూరు అగ్రికల్చర్ కాలేజీ, యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ సైన్సెస్ నుండి 105 మంది విద్యార్థులు హాజరుకాగా, వారికి వ్యక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డాక్టర్ జి.వెంకటేశ్వర్లు తో కలసి నార్మ్ డైరెక్టర్ బహుమతులు అందజేశారు. ఈఎస్ఎం విభాగం హెడ్ డా. సెంథిల్ వినాయగం, డా. గణేష్‌కుమార్, నార్మ్ ప్రధాన శాస్త్రవేత్తలు జిఆర్‌కె. మూర్తి, డి. తమ్మిరాజు, కె. కరీ ముల్లా, పిఆర్‌వో అనీజ తదితరులు పాల్గొన్నారు.





**Mana Telangana**

स्वतंत्र वार्ता
मेरा हैदराबाद
सोमवार, 6 दिसंबर, 2021 3

# कृषि शिक्षा दिवस समारोह आयोजित




हैदराबाद, 5 दिसबर (स्वतंत्र वार्ता)। स्वतंत्र भारत के पहले राष्ट्रपति और पहले केंद्रीय कृषि मंत्री, भारतरत्न डॉ. राजेंद्र प्रसाद की जयंती पर आईसीएआर-एनएएआरएम ने कृषि शिक्षा दिवस का आयोजन किया है। कृषि महाविद्यालय, कृषि विज्ञान विश्वविद्यालय, बेंगलुरु के कुल 105 छात्रों ने समारोह में सक्रिय रूप से भाग लिया। इस अवसर पर छात्रों के लिए नार्म द्वारा भाषण और प्रश्नोत्तरी प्रतियोगिताओं का आयोजन किया गया।

इस अवसर पर मुख्य अतिथि रहे नार्म के निदेशक डॉ. श्रीनिवास राव ने छात्रों को संबोधित किया और कृषि, उद्यमिता और क्षेत्र के समग्र विकास के महत्व पर जोर दिया। उन्होंने छात्रों को नौकरी की तलाश के बजाय दूसरों को रोजगार देकर अपनी उद्यमिता के माध्यम से सक्रिय रूप से योगदान देने के लिए प्रोत्साहित किया।

डॉ जी वेंकटेश्वरलू, संयुक्त निदेशक, नार्म ने देश में कृषि शिक्षा के महत्व और उच्च कृषि अनुसंधान और शिक्षा में नार्म की भूमिका के बारे में बताया। उन्होंने छात्रों को भविष्य में कृषक समुदाय की सेवा करने की सलाह दी।

विदाई समारोह के दौरान डॉ. चौ. श्रीनिवास राव और डॉ जी वेंकटेश्वरलू ने प्रश्नोत्तरी और भाषण प्रतियोगिताओं के विजेताओं को पुरस्कार प्रदान किए। यह कार्यक्रम हाईब्रिड मोड में आयोजित किया गया था जिसमें शिक्षकों, कर्मचारियों और छात्रों ने सक्रिय रूप से भाग लिया। इससे पूर्व, प्रधान वैज्ञानिक डॉ. गणेश कुमार ने सभा का स्वागत किया। डॉ. सेंथिल विनयगम, प्रमुख ईएसएम डिवीजन, नार्म के प्रधान वैज्ञानिक डॉ. जीआरके मूर्ति, डी. थम्मी राजू, के. करीमुल्ला ने प्रतियोगिताओं के मूल्यांकन में महत्वपूर्ण भूमिका निभाई और विजेताओं की घोषणा की। सुश्री अनीजा, पीआरओ, नार्म ने धन्यवाद प्रस्ताव रखा।

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

ABN ఆంధ్రజ్యోతి
HYDERABAD

# నార్మ్‌లో విద్యా దినోత్సవం

**రాజేంద్రనగర్, డిసెంబర్ 3(ఆంధ్రజ్యోతి):** విద్యార్థులు ఉద్యోగాల కోసం కాకుండా ఉద్యోగాలను కల్పించే వ్యాపారవేత్తలుగా ఎదగాలని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనెజ్‌మెంట్ (నార్మ్) డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్‌రావు సూచించారు. భారత తొలి రాష్ట్రపతి, వ్యవసాయశాఖ మంత్రి డాక్టర్ రాజేంద్రప్రసాద్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం నార్మ్‌లో వ్యవసాయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. బెంగళూరులోని అగ్రికల్చరల్ కాలేజీ, యూనివర్శిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ నుంచి 105 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నార్మ్ ఆధ్వర్యంలో వ్యవసాయ విద్యపై వకృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నార్మ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేశ్వర్లు, నార్మ్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ గణేశ్‌కుమార్, డాక్టర్ సెందిల్ వినాయగం, డాక్టర్ జీఆర్‌కె మూర్తి, డాక్టర్ తమ్మిరాజు, డాక్టర్ కె.కరీంముల్లా, అనీజ పాల్గొన్నారు.

**చార్మినార్:** మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**Andhra Jyothi**

# నార్మ్‌లో వ్యవసాయ విద్యా దినోత్సవం

**దిశ ,శంషాబాద్ :** భారత మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాజేంద్రనగర్‌లోని ఐసీఏఆర్– నార్మ్‌లో వ్యవసాయ విద్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. బెంగళూరులోని అగ్రికల్చర్ కాలేజ్ యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ నుంచి మొత్తం 105 మంది విద్యార్థులు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి అనంతరం విజేతలకు నార్మ్ డైరెక్టర్లు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ వ్యవసాయ రంగం, వ్యవస్థాపకత రంగం సమగ్ర అభివృద్ధికి నార్మ్ ప్రాధాన్యం తెలిపారు. డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ విద్య ప్రాధాన్యం, ఉన్నత వ్యవసాయ పరిశోధన, విద్యలో నార్మ్ పాత్ర గురించి వివరించారు. భవిష్యత్తులో రైతు సమాజానికి సేవ చేయాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గణేశ్‌కుమార్, డాక్టర్ సింథిల్, డాక్టర్ జీకే మూర్తి, డాక్టర్ తమ్మి రాజు, పీఆర్వో అనీజ, తదితరులు పాల్గొన్నారు.




వ్యవసాయ విద్యార్థులతో శ్రీనివాసరావు

**Disha**

టైమ్ టుడే
The New Generation Telugu Daily
www.epaper.timetoday.news
RANGAREDDY
రంగారెడ్డి
శనివారం | 4 | డిసెంబర్ | 2021

# రాజేంద్రనగర్ నార్మ్‌లో వ్యవసాయ విద్యా దినోత్సవ వేడుకలు

**రాజేంద్రనగర్, (సిఎన్ఎస్ఐ):**

స్వతంత్ర భారతదేశ మొదటి రాష్ట్రపతి, మొదటి కేంద్ర వ్యవసాయ మంత్రి అయిన భారతరత్న డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ నార్మ్ లో శు క్రవారం వ్యవసాయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించింది. బెంగళూరులోని అగ్రికల్చర్ కాలేజ్, యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ నుండి మొత్తం 105 మంది విద్యార్థులు వేడుకల్లో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నార్మ్ ఆధ్వర్యంలో వక్తృత్వ పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన నార్మ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయం, వ్యవస్థాపకత, రంగం యొక్క సమగ్రాభివృద్ధికి గల ప్రాధాన్యతను నొక్కి చెప్పారు. ఉద్యోగాన్వేషణకు బదులు ఇతరులకు ఉపాధి కల్పించడం ద్వారా వారి వ్యవస్థాపకత ద్వారా చురుకుగా సహకరించాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. డాక్టర్ జి. వెంకటేశ్వర్లు, జెటి



దేశంలో వ్యవసాయ విద్య యొక్క ప్రాముఖ్యత మరియు ఉన్నత వ్యవసాయ పరిశోధన, విద్యలో నార్మ్ పాత్ర గురించి డైరెక్టర్ వివరించారు. భవిష్యత్తులో రైతు సమాజానికి సేవ చేయాలని విద్యార్థులకు సూచించారు. వైభవోత్సవ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్. క్విజ్, వక్తృత్వ పోటీల్లో విజేతలకు శ్రీనివాసరావు, డాక్టర్ జి. వెంకటేశ్వర్లు బహుమతులు అందజేశారు. హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది,




విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ గణేష్ కుమార్ స్వాగతం పలికారు. డా. సెంథిల్ వినాయగం, హెడ్ ఈఎస్ఎం విభాగం, ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్లు జిఆర్కే మూర్తి, డి. తమ్మి రాజు, కె. కరీముల్లా పోటీలను మూల్యాంకనం చేయడంలో కీలక పాత్ర పోషించి విజేతలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నార్మ్ ప్రజా సంబంధాల అధికారి అనీజ, తదితరులు పాల్గొన్నారు. 0

**Time Today**

हिन्दी मिलाप

# नार्म में कृषि शिक्षा दिवस समारोह आयोजित

**हैदराबाद, 4 दिसंबर-(मिलाप ब्यूरो)** राष्ट्रीय कृषि अनुसंधान प्रबंध अकादमी (नार्म), राजेंद्रनगर में 3 दिसंबर, 2021 को स्वतंत्र भारत के पहले राष्ट्रपति व केंद्रीय कृषि मंत्री भारत रत्न डॉ. राजेंद्र प्रसाद की जयंती पर कृषि शिक्षा दिवस समारोह का आयोजन किया गया।

आज यहाँ जारी प्रेस विज्ञप्ति के अनुसार, समारोह में कृषि विज्ञान विश्वविद्यालय, बेंगलुरू के कृषि कॉलेजों के लगभग 150 विद्यार्थियों ने नार्म द्वारा आयोजित भाषण और प्रश्नोत्तरी प्रतियोगिता में भाग लिया। समारोह में नार्म के निदेशक डॉ. श्रीनिवास राव ने बतौर मुख्य अतिथि भाग लिया। उन्होंने अपने संबोधन में कृषि, उद्यमिता और क्षेत्र के समग्र विकास के महत्व पर ज़ोर दिया। उन्होंने छात्रों को नौकरी तलाशने के बजाय, दूसरों को रोज़गार देकर अपनी उद्यमिता के माध्यम से सक्रिय रूप से योगदान देने के लिए प्रोत्साहित किए जाने की बात कही। समारोह में नार्म के संयुक्त निदेशक डॉ. जी. वेंकटेश्वरलु ने देश में कृषि शिक्षा के महत्व और उच्च कृषि अनुसंधान व शिक्षा में नार्म संस्थान की भूमिका के बारे में विस्तृत जानकारी प्रदान की।



*नार्म में पूर्व राष्ट्रपति भारत रत्न डॉ. राजेंद्र प्रसाद की जयंती पर आयोजित कृषि शिक्षा दिवस समारोह का दृश्य।*

उन्होंने छात्रों को भविष्य में कृषक समुदाय की सेवा करने की भी सलाह दी।

समारोह के समापन के दौरान डॉ. सी.एच. श्रीनिवास राव और डॉ. जी. वेंकटेश्वरलु ने प्रश्नोत्तरी और भाषण प्रतियोगिताओं के विजेताओं को पुरस्कार प्रदान किये। इस समारोह में शिक्षकों, कर्मचारियों और छात्रों ने बड़ी संख्या में भाग लिया। इससे पूर्व प्रधान वैज्ञानिक डॉ. गणेश कुमार ने सभा का स्वागत किया। नार्म के ईएसएम विभाग के प्रमुख डॉ. सैंथिल विनयागम, नार्म के प्रधान वैज्ञानिक डॉ. जी.आर.के. मूर्ति, डॉ. थम्मी राजू, के. करीमुल्ला ने प्रतियोगिताओं के मूल्यांकन में महत्वपूर्ण भूमिका निभाई और विजेताओं की घोषणा की। कार्यक्रम का समापन नार्म के जनसंपर्क अधिकारी अनिजा के धन्यवाद ज्ञापन से हुआ।